హైదరాబాద్ వార్త





స్వర్ణిక కూచిపూడి రంగప్రవేశంలో ఒక దృశ్యం

# ముగ్ధ మనోహరం

## స్వర్ణిక కూచిపూడి రంగప్రవేశం

**రవీంద్రభారతి, ఆగస్టు 24 ప్రభాతవార్త :** ప్రముఖ సాంస్కృతిక సంస్థ అక్షద స్కూల్ ఆఫ్ ఫెర్ఫామింగ్ ఆర్ట్స్, గురు నిహంత్రిరెడ్డి శిష్యురాలు బి.స్వర్ణిక కూచిపూడి రంగప్రవేశం ముగ్ధమనోహరంగా సాగింది.

ఆహుతులను ఆకట్టుకుంది. బషీర్‌బాగ్‌లో భారతీయ విద్యాభవన్ వేదికగా స్వర్ణిక ముందుగా విఘ్ననాయకుడును స్తుతిస్తూ నటరాగం ఆదితాళంలో ఆనందనర్తన గణపతిం అంశంతో రంగప్రవేశ ప్రదర్శనను ప్రారంభించారు.

రాగమాలికరాగం ఆదితాళంలో నందనందన, రుక్మిణి ప్రవేశం, ఏమో రాధమ్మ, పిబరే రామరసం, మన్‌హే మహేరప్రధారి తదితర అంశాలతో అద్భుత హావభావాలను శృతిలయబద్ధంగా నర్తించి చివరిగా మంగళంతో ప్రదర్శనను ముగించి ప్రేక్షకుల హర్షధ్వానాలమధ్య ప్రశంసలు, శుభాకాంక్షలు అందుకుంది. గురు నిహంత్రిరెడ్డి కొరియోగ్రఫీ, రేణుకాప్రసాద్, నిహంత్రిరెడ్డిలు నట్టువాంగం, స్వేతప్రసాద్ గాత్రం, వి.శ్రీధరాచారి మృదంగం, ఉమావెంకటేశ్వర్లు వేణువు, డా. ఆర్.శ్రీకాంత్ తబలతో అద్భుత వాద్యసహకారం అందించి స్వర్ణిక కూచిపూడి రంగప్రవేశాన్ని మరింత రక్తికట్టించారు. చివరిగా కార్యక్రమానికి హాజరైన అతిథులు కళాకారిణి స్వర్ణికకు శుభాశీస్సులు, గురు నిహంత్రిరెడ్డిలను అభినందనలు తెలిపారు.







# 20 ఏళ్ల తర్వాత తొలిసారి..

- ముఖ్యమంత్రుల రాక కోసం ఉస్మానియా నిరీక్షణ
- నేడు సిఎం రేవంత్‌రెడ్డి అడుగులు
- ఎట్టకేలకు ఫలించనున్న విద్యార్థుల ఆకాంక్ష
- వర్సిటీలో వందలాది టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టుల ఖాళీ
- పెద్ద సంఖ్యలో యూనివర్సిటీ భూములు కబ్జా
- ఉస్మానియా మూలాల నుంచి ఎదిగిన పలువురు రాష్ట్ర స్థాయి నేతలు
- రాష్ట్ర విద్యారంగంలో సమూల మార్పులపై ప్రసంగించనున్న రేవంత్
- రూ.80 కోట్ల వ్యయంతో నిర్మాణమైన రెండు వసతి గృహాలకు సిఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం

**తార్నాక, ఆగస్టు 24 ప్రభాతవార్త :** ఉద్యమాలకు ఊపిరిపోసిన ఉస్మానియా యూనివర్సిటీలో రెండు దశాబ్దాల తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాలు జరగనున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 25న ఓయూకు రానున్నారు. రాష్ట్ర విద్యారంగంలో సమూల మార్పులపై ఈ సందర్భంగా సిఎం ప్రసంగించనున్నారు. ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో సుదీర్ఘకాలంగా వర్సిటీలో నెలకొని ఉన్న అనేక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నంలో విద్యార్థులు ఉన్నారు.

ఉస్మానియా వర్సిటీలో రూ.80 కోట్ల వ్యయంతో నిర్మాణమై 1200 మంది విద్యార్థులకు వసతి కల్పించే రెండు హాస్టళ్లను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆర్థిక సహాయంతో మరో 300 మంది విద్యార్థులకు వసతి కల్పించే రెండు కొత్త హాస్టళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. రూ.10 కోట్ల వ్యయంతో డిజిటల్ లైబ్రరీ రీడింగ్ రూం పనులను ప్రారంభించనున్నారు. ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియంలో తెలంగాణ విద్యా రంగంలో మార్పులు ప్రభుత్వ ప్రణాళిక అనే అంశంపై సీఎం ప్రసంగించనున్నారు. వాస్తవానికి ఉస్మానియా వర్సిటీలో టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులను ఎప్పుడో ఉమ్మడి రాష్ట్ర హయాంలో భర్తీ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక్క ఖాళీ పోస్టునూ భర్తీ చేయలేదు. ఇంజనీరింగ్, సైన్స్, ఆర్ట్స్ ఇలా అనేక కోర్సులకు సంబంధించి పెద్ద ఎత్తున ఖాళీలున్నాయి. ఇంజనీరింగ్ కోర్సులో ఒక్క ప్రొఫెసర్ కూడా లేరు. కాంట్రాక్టు, గెస్ట్ లెక్చరర్లతోనే కోర్సును కొనసాగిస్తున్నారు. ఉర్దూ డిపార్ట్‌మెంట్‌లో 19 మంది అధ్యాపకులకుగాను నలుగురే ఉన్నారు. సైకాలజీలో, ఫిలాసఫీలో ఇద్దరు మాత్రమే ప్రొఫెసర్లున్నారు. వర్సిటీలో 1400 టీచింగ్ పోస్టులకుగాను ప్రస్తుతం వెయ్యి వరకు ఖాళీగా ఉన్నాయి. నాన్‌టీచింగ్ పోస్టులు 2300 వరకు ఖాళీగా ఉన్నాయి. దీంతో అకాడమిక్ నిర్వహణ పూర్తిగా దెబ్బతిన్నది. ఉస్మానియా యూనివర్సిటీని 1917లో స్థాపించినప్పుడు నిజాం రాజు పెద్ద ఎత్తున భూసేకరణ చేపట్టి ఎకరాకు రూ.2 చొప్పున సుమారు 2200 ఎకరాల మేర సేకరించి వర్సిటీ పేరుమీద రాసిచ్చారు. అయితే 1950లో ఉస్మానియా యూనివర్సిటీ భూమి 1627 ఎకరాలున్నట్లుగా ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఆ తర్వాత కాలంలో రాజకీయ ప్రాబల్యంతోనే యూనివర్సిటీల భూములు కబ్జాకు గురయ్యాయి. వివాదంలో ఉన్న 251.64 ఎకరాలపై కోర్టు విచారణ సందర్భంలో సరైన పత్రాలను అందించడంలోనూ వర్సిటీ అధికారులు విఫలమవుతున్నారనే ఆరోపణలున్నాయి. వర్సిటీ భూములను సర్వే చేసి హద్దులు నిర్ణయించాల్సిన అవసరం ఉంది. ఉస్మానియా యూనివర్సిటీ ఎన్నికల్లో గెలిచిన ఎంతో మంది రాష్ట్ర స్థాయి నేతలుగా ఎదిగారని, దీన్ని దృష్టిలో పెట్టుకొని యూనివర్సిటీలో ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

**భద్రత కట్టుదిట్టం**

ముఖ్యమంత్రి కార్యక్రమాల్లో ఎవరైన అవాంఛనీయ అల్లర్లకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా క్యాంపస్‌లో అదనపు బలగాలను మోహరించనున్నట్లు పోలీసులు తెలిపారు. ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడితే అరెస్ట్ చేయనున్నట్లు హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో యూనివ ర్సిటీ క్యాంపస్‌లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు ఏసిపి జగన్ మీడియాకు తెలిపారు.

# గణనాథుని ఆగమన వేళ.. ట్రాఫికర్

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** భాగ్యనగరంలో వినాయక చవితి సంబురాలు ప్రారంభమయ్యాయి. మండపాల నిర్వాహకులు విగ్రహాలను తరలించే క్రమంలో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎత్తైన భారీ విగ్రహాలను తయారీ కేంద్రం నుంచి నెలకొల్పే ప్రాంతాలకు తరలించడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఆదివారం ఖైరతాబాద్ నుంచి అమీర్‌పేట్ వెళ్తున్న గణేశుడి విగ్రహం తీసుకెళ్తున్న లారీ పంజాగుట్ట చౌరస్తా ఫ్లైఓవర్ కింద ఇరుక్కుపోయింది. దీంతో పంజాగుట్ట చౌరస్తా పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు తక్షణమే చర్యలు చేపట్టి సురక్షితంగా లారీని బంజారాహిల్స్ వైపు మళ్లించారు. అనంతరం ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. పండుగ సమయంలో ఇలాంటి ఘటనలు జరగకుండా వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. భారీ విగ్రహాల తరలింపుతో నగరంలో ప్రతినిత్యం ఎక్కడో ఒక చోట ట్రాఫిక్ తిప్పలు తప్పడం లేదని వాహనదారులు పేర్కొంటున్నారు. అయితే భారీ విగ్రహాలను ఏర్పాటు చేసే మండప నిర్వాహకులు ముందస్తుగా రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. ఇటీవల జరిగిన ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ వైర్లు ఉన్నచోట తగిన జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.

నిమజ్జన ఊరేగింపుతో సమానంగా ఆగమన్ సెలబ్రేషన్..

సిటీలో నయా ట్రెండ్ మొదలైంది. ఒకరిని చూసి మరొకరు గణేష్ ఆగమాన్ పేరిట వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఒకప్పుడు నిమజ్జన సమయంలోనే ఊరేగింపుగా వెళ్లే నగరవాసులు ఇప్పుడు ఆగమన్ కూడా అదే స్థాయిలో నిర్వహిస్తున్నారు. డీజే సౌండ్స్, డప్పు చప్పుళ్లు, కళాకారుల నృత్యాలు, పులివేషదారణలు తదితరవి ఏర్పాటు చేసి ఆగమన్ ఊరేగింపును అంగరంగా వైభవంగా నిర్వహిస్తున్నారు. కానీ, ఆగమన్ వేడుకలతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఆగమన్ ఊరేగింపు సాగుతున్న సమయంలో వెనకల వస్తున్న వాహనాలు నత్తలా సాగుతున్నాయి. కిలో మీటర్ ప్రయాణానికి కనీసం 30 నిమిషాల సమయం పడుతుందని వాహనదారులు వాపోతున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో రోడ్లను బ్లాక్ చేసి ఆగమన్ ఏర్పాట్లను నిర్వహించడం వలన ఆయా రూట్లలో వెళ్లే వాహనదారులు కొత్త మార్గాలో ప్రయాణించాల్సి వస్తోంది. తద్వారా ఇప్పటికే ట్రాఫిక్ వలయంలో చిక్కుకొని నరకయాతన అనుభవిస్తున్న నగరవాసులు.. గమ్యస్థానాలను చేరుకునేందుకు గంటల సమయం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండపాల ఏర్పాటుతో ఇప్పటికే పలు ప్రాంతాల్లో రాకపోకలు పూర్తిగా బంద్ అయినట్లు పేర్కొంటున్నారు.

**రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయొద్దు మండపాల నిర్వాహకులకు పోలీసుల ఆంక్షలు**

మరోవైపు పోలీసులు వినాయక మండపాల నిర్వాహకులకు కీలక నిబంధనలు, హెచ్చరికలు జారీ చేశారు. విగ్రహాల తరలింపు, గణపతి మండపాల ఏర్పాటు, నవరాత్రుల నిర్వహణ, నిమజ్జనం తదితర సమయాల్లో కచ్చితంగా పాటించాల్సిన పలు జాగ్రత్తలను సూచించారు.

- ట్రాఫిక్ ఎక్కువగా ఉండే సమయంలో విగ్రహాలు తరలించొద్దు.
- విగ్రహం ఎత్తుని బట్టి ముందుగానే రూట్ ఎంచుకోండి.
- నిపుణులైన డ్రైవర్లను నియమించుకోండి. చిన్న వాహనాల్లో భారీ విగ్రహాలు తరలించొద్దు.
- చిన్నారులను విగ్రహాల తరలింపు కోసం తీసుకెళ్లొద్దు.
- విద్యుత్ వైర్ల విషయంలో జాగ్రత్త. భారీ విగ్రహాలను వాహనంలో పెట్టేందుకు క్రేన్లు వాడండి.
- మండపం ఏర్పాటు కోసం ఆన్‌లైన్‌లో పర్మిషన్ తప్పనిసరి. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకొని అనుమతి తీసుకోవాలి.
- విద్యుత్ కనెక్షన్‌కు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుంది. ఎలాంటి డీడీ కట్టాల్సిన అవసరం లేదు. అయినా విద్యుత్ అధికారుల పర్మిషన్ తీసుకోండి. మండపాల నిర్మాణ పనులు నిపుణులకు అప్పగించండి. విద్యుత్ పనులు సొంతంగా చేయొద్దు.
- మండపాల కోసం రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయొద్దు. ప్రజలకు అసౌకర్యం కలిగించొద్దు.
- డీజేలకు అస్సలు అనుమతిలేదు. రాత్రి 10 గంటల తర్వాత మైక్ వాడొద్దు.
- మైక్‌లు వాడేటప్పుడు సౌండ్ లెవెల్స్ ప్రభుత్వ నిబంధనల మేరకే ఉండాలి. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి.
- ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి.

మిగతా 3లో

# బెంగళూరు టు హైదరాబాద్ భారీగా కొకైన్

- గ్రాము రూ.9 వేలు
- ఇన్నోవాలో రవాణా
- ముగ్గురు నిందితుల అరెస్ట్
- 33.3 గ్రాముల కొకైన్ సీజ్



**హైదరాబాద్, ఆగస్టు 24 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో కొకైన్ తరలిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేశారు పోలీసులు. రాంకోఠి దగ్గర తనిఖీ లు నిర్వహిస్తుండగా ఇన్నోవా క్రిస్టా వాహనంలో తరలిస్తున్న కొకైన్ ను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ఆదివారం తనిఖీలు చేపట్టిన ఎక్సైజ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీమ్ రాంకోఠి వర్ధమాన్ బ్యాంకు దగ్గర ఇన్నోవా క్రిస్టా వాహనంలో తరలిస్తున్న కొకైన్ ను స్వాధీనం చేసుకొని ముగ్గురిని అరెస్ట్ చేశారు. నాంపల్లికి చెందిన మిస్బాహిద్దీన్ ఖాన్, బంజారాహిల్స్‌కు చెందిన అలీఅస్గర్ గులని, యూఎస్ సిటిజన్ అయిన జుబైర్‌అలీని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి దగ్గర నుంచి 33.3 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. నిందితులను విచారించగా, మిస్బాహిద్దీన్ ఖాన్, అస్గర్ గులాబీలు కొకైన్‌ను తరుచు పార్టీలలో వాడుతున్నట్లు తేలింది. హైదరాబాద్ నగరంలో కొకైన్ లభ్యం కాకపోవడంతో బెంగళూరులో ఏడాది క్రితం ఓ పార్టీలో పరిచయం అయిన మహమ్మద్ అజారుద్దీన్ వద్ద కొకైన్‌ను గ్రాము 9 వేలకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు పోలీసులు. యూఎస్ సిటిజన్ అయిన జుబైర్ అలీ నెలన్నర క్రితం నగరానికి వచ్చాడని, వారు కొకైన్ కొనుగోలు చేసేందుకు అతని ఇన్నోవా కారును ట్రాన్స్‌పోర్ట్‌గా వాడుతున్నారని తెలిపారు పోలీసులు. కొకైన్ సప్లై చేస్తున్న మహమ్మద్ అజారుద్దీన్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితులు ముగ్గురిని అరెస్ట్ చేసి, వారి వద్ద 33.3 గ్రాముల కొకైన్‌ను సీజ్ చేసిన పోలీసులు తదుపరి చర్యల నిమిత్తం నారాయణగూడ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.



ప్రసంగిస్తున్న జస్టిస్ చంద్రకుమార్

# రాజ్యాంగాన్ని పాఠ్యాంశాలలో చేర్చాలి

## భారత రాజ్యాంగ దీక్షలో పలువురు నేతల డిమాండ్

**ధర్నాచౌక్, ఆగస్ట్ 24, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు సబ్జెక్టులుగా పాఠ్యాంశములలో చేర్చాలని పలువురు నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో జైభీం మహాసేన, తెలంగాణ సామాజిక, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు జస్టిస్ చంద్రకుమార్, సంవిధాన్ బచావో కమిటీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవస్థాపకులు డాక్టర్ వినయ్‌కుమార్, రిటైర్డ్ ఐఆర్‌టీఎస్ డాక్టర్ అప్పికట్ల భరత్‌భూషన్, జాతీయ మాల మహానాడు అధ్యక్షులు జి.చెన్నయ్య, ప్రజాకవి

మిగతా 3లో



# ప్లైవుడ్ గోడౌన్‌లో భారీ అగ్నిప్రమాదం

## పెద్ద ఎత్తున ఆస్తి నష్టం

**అత్తాపూర్ ఆగస్టు 24, ప్రభాతవార్త:** మైలార్ దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కాటేదాన్ ప్రాంతంలో ఆదివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్లైవుడ్ గోడౌన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసు కొచ్చారు. ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదానికి గల కార ణాలు ఇంకా తెలియరాలేదు.

షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ఘటన జరిగి ఉంటుందని ప్రాథ మికంగా భావిస్తున్నారు. ఈ అగ్నిప్ర మాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, అయితే గోడౌన్‌లో ఉన్న లక్షల విలువైన సామాగ్రి కాలి బూడిదైనట్లు తెలుస్తోంది. పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



పోతురాజులు, శివసత్తుల విన్యాసాల దృశ్యం

# మల్లన్న స్వామికి ఘనంగా బోనాలు

**నార్సింగి, ఆగస్టు 24 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ కాలనీలో ఉన్న మల్లన్న దేవాలయం వందలాది మంది భక్తజనులతో కిటకిటలాడింది. డప్పుల దరువుకు అనుగుణంగా పోతురాజులు చేసిన ఆహాకారాలు, శివసత్తుల నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మల్లన్నకు భక్తజనులు సాంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించి ముడుపులు చెల్లించుకున్నారు. దశాబ్దాల కాలంగా ఈ ప్రాంతాలలో మల్లన్న స్వామి వేడుకలను స్థానిక ప్రజలు ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగానే ఆదివారం మల్లన్న కళ్యాణం, బోనాల వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, పుర ప్రముఖులు క్యాతం

మిగతా 3లో

లాల్ సలామ్



సురవరం భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న డిప్యూటీ సిఎం భట్టి, సిపిఐ అగ్ర నేత నారాయణ తదితరులు

# అర్ధ శతాబ్దిగా హిమాయత్‌నగర్‌తో అనుబంధం

## సురవరం మృతితో ముగ్ధూం భవన్‌లో విషాద ఛాయలు
## అంతియ యాత్రకు భారీగా తరలి వచ్చిన అభిమానులు

**సైఫాబాద్, ఆగస్టు 24 ప్రభాతవార్త:** ప్రముఖ కమ్యూనిస్టు నేత, మానవతావాది, పార్లమెంట్ మాజీ సభ్యుడు సురవరం సుధాకర్‌రెడ్డి మృతి చెందడంతో హిమాయత్‌నగర్‌లో విషాదా ఛాయలు అలుముకున్నాయి. ఈ ప్రాంతం విషాదంలో మునిగిపోయింది. శనివారం మృతి చెందిన సుధాకర్‌రెడ్డి భౌతిక కాయాన్ని ప్రజలు, నాయకులు, అభిమానుల సందర్శనార్థం ఆదివారం హిమాయత్‌నగర్‌లోని మగ్దూం భవన్‌లో ఉంచడం జరిగింది. సురవరానికి అర్ధశతాబ్ద కాలంగా హిమాయత్‌నగర్‌తో అనుబంధం ఉంది. విద్యార్థి నాయకుడిగా, యువజన నాయకుడిగా, సిపిఐ నేతగా ఆయన మగ్దూం భవన్‌కు ప్రతిరోజు వచ్చేవారు. ఆయన మరణ వార్త తెలియడంతో శని, ఆదివారాల్లో విషాదఛాయలు అక్కడ అలుముకున్నాయి. వేలాది మం ది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన భౌతిక కాయాన్ని సంద ర్శించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రులతోపాటు మాజీ గవర్నర్లు, రాష్ట్ర మంత్రులు, అధికార, ప్రతిపక్ష నేతలు ఆయన సేవలను కొనియాడారు. కార్యకర్తలు అమర్ హై సురవరం సుధాకర్‌రెడ్డి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మగ్ధూం భవన్ నుంచి ఆయన భౌతిక కాయాన్ని తీసుకువెళుతుండగా అంతిమ యాత్రలో పోలీసులు గౌరవ వందనాన్ని సమర్పించారు. ప్రభుత్వ అధికారం లాంఛనాలతో సురవరం అంతిమయాత్ర కొనసాగింది. ఆయనకు గౌరవ సూచికంగా గాల్లోకి పోలీసులు కాల్పులు జరిపారు. అంతిమ యాత్రలో రెడ్ షర్ట్ వాలంటీర్లు పార్టీ పతాకాలను చేబూని పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ రాణి సతీ దాది ఉత్సవాలు

**చార్మినార్,ఆగష్టు 24 ప్రభాతవార్త :** ఘాన్సీబజార్ డివిజన్ పరిధిలోని ఝూలాలో అత్యంత వైభవంగా శ్రీ రాణి సతీ దాది ఉత్సవాలు రాణి సతీ మందిరం, నారాయణి ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. ఘాన్సీబజార్, అత్తాపూర్, బంజారాహిల్స్, దోమలగూడతో పాటు నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన వేలాది మంది మార్వాడీలు పాల్గొని రాణి సతీ మందిరంలో పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మందిరం చైర్మన్ మధుసూధన్, ప్రతినిధులు గిరిధర్ లాల్ అగర్వాల్, ఆర్‌ఎ అగర్వాల్, తరుణ్ కుమార్ అగర్వాల్, రాజ్‌కుమార్, రమేష్‌జీతో పాటు పలువురు పాల్గొ న్నారు. హుస్సేనీఆలం పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పాఠశాల వద్ద విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్దు

**చార్మినార్, ఆగష్టు 24, ప్రభాతవార్త :** బహదూర్‌పుర నియోజకవర్గం కిషన్‌బాగ్ డివిజన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల (తెలుగు, ఉర్దూ మీడియం) ప్రహరీ గోడను ఆనుకుని ఉన్న స్థలంలో విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాటు చేస్తున్న కొత్త విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పనులను వెంటనే విరమించుకోవాలని బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ అధికారులను కోరారు. ఈమేరకు చార్మినార్ డివిజన్ విద్యుత్ డిఈ, తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు వచన్‌కు వినతి పత్రం అందజేశారు. తక్షణమే స్పందించిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు వచన కిషన్‌బాగ్ సబ్ స్టేషన్ ఎఈతో ఫోన్లో మాట్లాడారు. చిన్న పిల్లల ప్రాణాలకు హాని కలిగించే విధంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటును నిలిపి వేయాలని ఆదేశించారు.



బిఆర్ఎస్ నేత క్రిష్ణకు సమస్యలు వివరిస్తున్న స్థానిక ప్రజలు

## సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

**దుండిగల్, ఆగష్టు 24, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చే ప్రతీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు పలువురు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానందల దృష్టికి తీసుకెళ్ళి వారి సహాయ సహకా రాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

## 210 మందికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు

**పేట్ బషీరాబాద్, ఆగష్టు 24, ప్రభాతవార్త :** మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి సూరారం వారి తరుపున గైనకాలజీ (స్త్రీ సంబంధిత వ్యాధులు), చిన్నపిల్లల డాక్టర్ల బృందం వారిచే వాతావరణ ప్రభావం దృష్ట్యా కాలనీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా విశ్వకర్మ కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ నందు ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 210 మందికి వివిధ ఆరోగ్య పరీక్షలు చేశారు. మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అవసమైన వారికి ఆపరేషన్లు కూడా ఉచితముగా చేస్తామని డాక్టర్ల బృందం తెలిపింది. స్త్రీ సంబంధిత వ్యాధుల డాక్టర్ల బృందం, చిన్న పిల్లల డాక్టర్ల బృందం క్యాంప్ ఆర్గనైజర్లు, నర్సింగ్ సిబ్బంది, ఫార్మసీ సిబ్బంది విశ్వకర్మ కాలనీ నాయకులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న నవారు మల్లారెడ్డి తదితరులు

## బడంగ్‌పేట్ డ్రెయినేజీ సమస్యల పరిష్కారం

**సరూర్‌నగర్, ఆగష్టు 24, ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సహకారంతో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ అల్మాస్‌గూడ వైఎస్ఆర్ నగర్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కారం అయ్యిందని కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ నవారు మల్లారెడ్డి తెలిపారు. డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం కార్పొరేషన్ తరపున చేపట్టిన పైపలైన్ పనులను ఆయన స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ ఫేస్-2 పరిధిలో అల్మాస్‌గూడ నుండి గుర్రంగూడ వెళ్లే ప్రధాన రోడ్డు పక్కన గత ఐదేళ్ళుగా యుజిడి వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగు నీరు ప్రవహిస్తూ స్థానిక కాలనీల ప్రజలతో పాటు ఇక్కడి నుండి వాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా ఉండేదని తెలిపారు. అయితే ఈ సమస్యను కెఎల్ ఆర్ దృష్టికి తీసుకెళ్ళడంతో ఆయన స్పందించి కమీషనర్ సరస్వతికి సమస్య పరిష్కరించాలని సూచించడంతో ఆమె చర్యలు తీసుకొని డ్రైనేజీ పనులు ప్రారంభమయ్యేలా చ చొరవ చూపారని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో డ్రైనేజీ సమస్యలు పరిష్కారం అవడంపై కాలనీల ప్రజల తరపున ఆయన కెఎల్ఆర్‌కు, కమీషనర్‌కు, ఇంజనీరింగ్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రగతి నగర్‌లో ఉచిత వైద్య శిబిరం

**నిజాంపేట్, ఆగష్టు 24, ప్రభాతవార్త :** ప్రగతి నగర్‌లోని సేవ్ మెడికల్స్ క్రాంతి కుమార్, 6వ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జగ్గా మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బు ల్లాపూర్ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్.ఎం.సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు బిపి, షుగర్, బ్లడ్ చెకింగ్ చేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించి నందుకు సేవ్ మెడికల్స్ వారిని అభినందించారు.



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న హన్మంత్‌రెడ్డి

# జస్టిస్ రాధారాణికి ఆంధ్రకేసరి స్మారక పురస్కారం

**నాంపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త :** న్యాయం, ధర్మం, సమాజహితం, ప్రజా సేవకే అంకితమైన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకొని ఆయన్ను స్మరించుకుంటూ అదేకోవలో హైకోర్టు న్యాయమూర్తిగా విశేషసేవలం దించిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రాధారాణికి స్మారక పురస్కారమివ్వడంతో ఎంతో సబబుగా ఉంద ని వక్తలు అన్నారు.

ప్రముఖ సాహిత్య సామాజిక సాం స్కృతిక ఆధ్యాత్మిక సేవాసంస్థ శ్రీ కమలాకర ఛారిట బుల్ ట్రస్ట్, కమలాకర లలిత కళాభారతి సం యుక్త ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ భాషా నిలయం లోని రావిచెట్టు రంగారావు కళావేదికలో డా. టి.గౌరీశంకర్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మానికి విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

గౌరవ అతిథులు డా. ఎన్. గోపాలకృష్ణ, రంగాచార్య, డా. కె.వి.కృష్ణ కుమారి, భారతి తదితరులతో కలిసి జస్టిస్ రాధారాణిని ఘనంగా సత్కరించి ఆంధ్రకేసరి స్మారక పురస్కారం ప్రదానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డా. అక్కిరాజు సుందరరామకృష్ణ దర్శ కత్వం, పర్యవేక్షణలో ప్రదర్శింపబడిన ఆంధ్రకేసరి సాహిత్య రూపకం వీక్షకులను ఆకట్టుకుంది.



జస్టిస్ రాధారాణి దంపతులకు ఆంధ్రకేసరి స్మారక పురస్కారంతో సత్కరిస్తున్న జస్టిస్ బి.చంద్రకుమార్, గోపాలకృష్ణ, కృష్ణకుమారి, భారతి తదితరులు



కథాకౌముది పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆజాద్, పద్మలత, శివప్రసాద్ తదితర ఎజి ఆఫీసు అధికారులు

## ప్రముఖ రచయితల కథాసంకలనం 'కథాకౌముది'

**నాంపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త :** ఆనాటి ప్రముఖ రచయితలు దక్షిణామూర్తి, నందివాడ భీమారావు వంటి గొప్పరచయితలతోపాటు ఈనాటి కథకుల వరకు పలువురు రచయితల కథాసంకలనం రంజని సంస్థ వారి కథా కౌముది 2025 పుస్తకమని ప్రముఖ సాహితీవేత్త చంద్రశేఖర్ ఆజాద్ అన్నారు. అద్భుత రచనలతో కూడిన ఈ పుస్తకం విద్యార్థులకు పరిశోధనా గ్రంథంగా ఉపయోగపడుతుందని తెలిపారు. రంజని తెలుగు సాహితీ సమితి నిర్వహణలో ఆధ్వర్యంలో ఏజి ఆఫీసు ప్రాంగణంలోని ఆరుబయలు కళావేదికలో జరిగిన కథా కౌముది ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆజాద్ కథాకౌముది పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏజి ఆఫీసు అకౌంట్ అధికారి, రంజని అధ్యక్షురాలు, రచయిత్రి పద్మలత జయరాంకు అభినందనలు తెలుపుతూ ఈనెలలో ఉద్యోగ విరమణ చేస్తున్నందున శుభాకాంక్షలు చెప్పారు. అద్దేపల్లి రాధాకృష్ణ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో సినీకథా మాటల రచయిత ఆకెళ్ళ శివప్రసాద్ ఉత్తమ కథకురాలు పద్మలత సంపాదకత్వంలో రూపొందిన ఈ సంకలనం పాఠకుల ఆదరణ తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో స్పందన, పార్వతీదేవి, కృష్ణంరాజు, చీకోలు సుందరయ్య, ఎం.వెంకటరమణ, ఏజీ ఆఫీసు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



జెఎసి ప్రతినిధులను అభినందిస్తున్న నల్లరాధా కృష్ణ

## సమస్యలపై పోరాటానికి ఐక్య కార్యాచరణ

**నాచారం, ఆగస్టు 24 ప్రభాతవార్త :** నాచారం డివిజన్ లోని అపార్టు మెంట్స్ అసోసియేషన్స్ జేఏసీ ఆదివారం ఏర్పాటు అయ్యింది. ఈ మేరకు నాచారంలోని బీసీఏ కార్యాలయంలో నాచారంలోని అపార్ట్ మెంట్స్ అసోసి యేషన్స్ అధ్యక్షులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అపార్ట్ మెంట్లల్లో ఉండే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడేందుకు జెఎసి ఏర్పడినట్లు తెలియ జేశారు. ఈ సందర్భంగా పలువురు ఎక్కువగా అపార్ట్ మెంట్లల్లో తాగునీరు రావ టం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అపార్ట్ మెంట్స్ ఉన్న డ్రైనేజి వ్యవస్థ సరిగ్గా లేదన్నారు. దీంతో డ్రైనేజీ పొంగి పొందుతున్న జలమండలి అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. భవిష్యత్తులో స్థానిక సమస్యలను కార్పొరేటర్, ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో 15 అపార్టుమెంట్ల అధ్యక్షులు హాజరవ్వగా కోఆర్డినేటర్ కళ్యాణ్ కుటీర్ ఏ బ్లాక్ అధ్యక్షులు తల్లా వెంకటేష్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా అపార్ట్ మెంట్స్ జేఏసి వ్యవస్థాపకులు, సలహాదారులు నల్ల రాధాకృష్ణ హాజరయ్యారు. ప్రతినిధులు జి. సత్యనారాయణ, సామునూరి రామకృష్ణ రాజు, డి.బాస్కర్ గుప్తా, బి. రణధీర్ రెడి, డి. రాఘు రామకృష్ణ, కామేశ్వర రావు, టి. అనురాధ, కరుణాకర్, భవాని అశోక్, పరమేష్, వేణు, రాధా కృష్ణ, పి.భాష తదితరులు పాల్గొన్నారు.



ఎసిపి చంద్రశేఖర్, సిఐ కె.నాగేంద్ర ప్రసాద్‌ను సన్మానిస్తున్న దేవాలయం కమిటి ప్రతినిధులు

## మహంకాళి అమ్మవారికి ఎసిపి ప్రత్యేక పూజలు

**చార్మినార్,ఆగస్టు 24 ప్రభాతవార్త :** చారిత్రాత్మక, ప్రసిద్ది గాంచిన లాల్‌దర్వాజ సింహవాహిని శ్రీ మహంకాళి దేవాలయాలన్ని ఛత్రినాక పోలీసు అధికారులు సందర్శించి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఛత్రినాక ఎసిపి సి.హెచ్.చంద్రశేఖర్, ఛత్రినాక పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.నాగేంద్ర ప్రసాద్ వర్మతో పాటు పలువురు ఎస్‌ఐలు దేవాలయాన్ని సందర్శించారు. అమ్మ వారికి పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా ఆలయ కమిటి చైర్మన్ బి.మారుతి యాదవ్, మాజీ చైర్మన్ కె.వెంకటేష్‌లు పోలీస్ అధికారులకు శాలువ కప్పి సన్మానించి అమ్మ వారి మెమోంటోలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి కోశాధికారి ఎ.చంద్రకుమార్, ప్రతినిధులు సంఘు ప్రకాష్, బి.విఠల్, ఎ.యశ్వంత్ గౌడ్‌లు పాల్గొన్నారు.

## సందర్శకులను ఆకట్టుకుంటున్న జూ పార్కులో సింహాలు



**చార్మినార్,ఆగస్టు 24 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులోని సింహాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఆదివారం జూ పార్కును వేలాది మంది పర్యాటకులు తిలకించారు. జూ పార్కులో ఆఫ్రికన్ సింహాలు ఎనిమిది, భారత దేశానికి చెందిన సింహాలు పద్నాలుగు ఉన్నాయి. సింహాలు పద్దెనిమిది సంవత్సరాలు మాత్రమే జీవిస్తాయి.



బిఆర్ఎస్ నేత హనుమంతరావును పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

## మైనంపల్లి అడుగుజాడల్లో పార్టీ కోసం పాటుపడతా

**నేరేడ్‌మెట్, ఆగస్టు 24 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో బిఆర్ఎస్ నేరేడ్‌మెట్ డివిజన్ మాజీ అధ్యక్షులు చెన్నారెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ఊపిరిగా ముందుకు సాగుతున్న మైనంపల్లి అడుగుజాడల్లో నడుస్తానని పేర్కొన్నారు. మల్కాజ్గిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. డివిజన్ ప్రజల సమస్యలు మైనంపల్లి దృష్టికి తీసుకెళ్లి అవి అన్నీ పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు మద్దతు పలికిన ప్రతి డివిజన్ నాయకునికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మైనంపల్లి హనుమంతరావు మాట తాను శాసనం వలే పాటిస్తానని ఎలాంటి పొరపాట్లలకు తావివ్వని అన్నారు.



ఆవిష్కరిస్తున్న ఆచార్య కొలకలూరి ఇనాక్, చిత్రంలో న్యాయమూర్తి పాటిబండ్ల సత్యనారాయణ ప్రసాద్

## ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక మహాగణపతి గ్రంథం

**చిక్కడపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త:** ధార్మిక ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా ఈ మహాగణపతి గ్రంథం నిలుస్తుందని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్, ప్రముఖ సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ప్రముఖ రచయిత పురాణపండ శ్రీనివాస్ దివ్యరచన 'నిను ప్రార్థన చేసెద' శ్రీ గణపతి నవరాతుల ఉత్సవాలను పురస్కరించుకుని జ్ఞానసరస్వతీ దేవాలయం సమర్పణలో గ్రంథావిష్కరణ సభ గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. గ్రంథాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ తాత తండ్రులను మించి ఆర్ష సాహితికి పురాణపండ శ్రీనివాస్ చేస్తున్న ఆధ్యాత్మిక భావజాల సేవ అనన్య సామాన్యమైందన్నారు. ఉన్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి పాటిబండ్ల సత్యనారాయణ ప్రసాద్ మాట్లాడుతూ అఖండ దైవబలంతో, నిస్వార్థ యజ్ఞ భావనతో, అసాధారణ ప్రతిభతో ఆధ్యాత్మిక గ్రంథాలను పురాణపండ శ్రీనివాస్ వెలుగులోకి తీసుకురావడం విశేషమని అన్నారు. కళా జనార్ధన మూర్తి మాట్లాడుతూ ఆధ్యాత్మిక, సాహిత్య , కవిత్వ రంగాలలో అప్రతిహత జైత్ర యాత్ర సాగిస్తున్న పురాణపండ శ్రీనివాస్ వెనుక ఉన్న దైవ బలానికి ఆయన నిర్విరామ కృషి, అసాధారణ ప్రతిభే కారణమన్నారు. జంటనగరాలే కాకుండా తెలంగాణలో ఎన్నో మఠాలలో, పీఠాలలో, ఆలయాలలో, ధార్మిక మండళ్లలో పురాణపండ శ్రీనివాస్ అపురూప గ్రంధాలు దర్శనమిస్తున్నాయని, ఈ ఉద్యమానికి ఊపిరిస్తున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల దేవాదాయ శాఖామంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కొండా సురేఖ , సీనియర్ ఐఏఎస్ అధికారులు కే.వీ. రమణాచారి, జి .కిషన్ రావు, కిమ్స్ హాస్పిటల్స్ చైర్మన్ బొల్లినేని కృష్ణయ్య, వారాహి చలన చిత్రం అధినేత సాయి కొర్రపాటి , తెలంగాణ పూర్వ స్పీకర్ మధుసూదనాచారి , జె జె హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ జయంతీ రెడ్డి తదితర ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రంథ రచయిత పురాణపండ శ్రీనివాస్ మాట్లాడుతూ తిరుమల శ్రీవారి శ్రీకటాక్షంగానే ఈ అపూర్వ కదలికలన్నీ జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ పార్లమెంటరీ జాయింట్ కన్వీనర్ ఏ. వినాయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు నివారించడానికి హైటెన్షన్ వైర్ల క్రమబద్దీకరణ

**చిక్కడపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త:** విద్యుత్తు ప్రమాదాలు నివారించడానికి హైటెన్షన్ వైర్లను క్రమబద్దీకరించబోతున్నట్లు గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. ఆదివారం గాంధీనగర్ డివిజన్ పరిధిలో మాల బస్తి మెయిన్ రోడ్డు వద్ద వినాయచవితి సందర్భంగా హైటెన్షన్ వైర్ల క్రమబద్దీకరణ కార్యక్రమాన్ని హైటెన్షన్ ఎలక్ట్రికల్ వైర్లను తొలగించి హెచ్ టి బంచ్ కేబుల్ ఏర్పాటు చేయాలని స్థానికుల అభ్యర్థన మేరకు కోరిన గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ గారు ఆదేశాల మేరకు బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ సిబ్బంది వెంట వుండి పనులను జరిపించారు.టిఎస్ఎస్‌పిడిసిఎల్ అదనపు డీఈఈ సంపత్, ఏఈ సంతోష్ సహకారంతో విద్యుత్ తీగలను తొలగించి హెచ్ టి బంచ్ కేబుల్ ఏర్పాటు చేసారు. దానికి అనుగుణంగా నూతన విద్యుత్తుస్తంభాన్ని ఏర్పాటు చేశారు. వినాయక చవితి సందర్భంగా డివిజన్లలో విద్యుత్ తీగల క్రమబద్ధీకరణ చెట్ల కొమ్మలను తొలగించేందుకు వినాయక మండపాల ఏర్పాట్లలో ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే కార్పొరేటర్ కార్యాలయం నెంబర్ 77998 19991 కు సంప్రదించాలని కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో బిజెపి నేతలు మదన్మోహన్, గోపి, అరుణ్ కుమార్, రాహుల్,సాయి తేజ, వరప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## చక్రాల లక్ష్మీకాంత శర్మకు జీవన సాఫల్య పురస్కారం

**చిక్కడపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త:** మానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో 'శ్రీరామ సుగ్రీవ మైత్రి' పద్యనాటక ప్రదర్శన, ప్రముఖ రచయిత 'చక్రాల లక్ష్మీకాంతశర్మకు జీవన సాఫల్య పురస్కార ప్రదానం చేయబోతున్నట్లు నిర్వాహక సంస్థ స్థాపక కార్యదర్శి రఘుశ్రీ వివరించారు. శ్రీ త్యాగరాయ గానసభలో సెప్టెంబరు 1న ప్రదానం చేయనున్నారు. ముఖ్యఅతిథిగా కేంద్రీయ విశ్వవిద్యాలయం గాయకుడు డిఎస్‌వి.శాస్త్రి తదితరులు హాజరు కానున్నారు.

# వైకుంఠ ధామం అభివృద్ధికి సహకరిస్తా

### టియుఎఫ్ఐడిసి చైర్మన్ నర్సింహారెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 24 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివార్లలోని మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొ రేషన్ పరిధిలోని జిల్లెలగూడ చల్లా లింగారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనుక ఉన్న వైకుంఠ ధామం అభివృద్ధికి సహకరిస్తామని తెలంగాణ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టియుఎఫ్ఐడిసి) చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు, జిల్లెలగూడ గ్రామ మాజీ ఎంపిటిసి సిద్దాల దశరథ వినతి మేరకు పర్యటించిన ఆయన శ్మశాన వాటికను పరిశీలించారు. ఈ సందర్భంగా సిద్దాల దశరథతో పాటు ఆయన సోదరులు సిద్దాల బాబయ్య, సిద్దాల కొమురయ్య, స్వర్గీయ సిద్దాల యాదయ్య, స్వర్గీయ సిద్దాల పాండులు తమ తల్లిదండ్రులు సిద్దాల కమలమ్మ, జంగయ్యల స్మారార్థం తమ స్వంత డబ్బులతో నిర్మించిన దహన వాటికను అదే విధంగా అంత్యక్రిలయ కోసం వచ్చే వారు కూర్చోడానికి వీలుగా ఏర్పాటు చేసిన 20 సిమెంట్ బెంచీలను ఆయన పరిశీలించారు. అయితే శ్మశానవాటికలో ఆదనంగా మరో దహనవాటికను నిర్మించాలనీ, అంత్యక్రియల కోసం వచ్చే వారి కోసం స్నానాల గదులను నిర్మించాలనీ, నీటి సరఫరా చేయించాలనీ, చుట్టూ ప్రహరీ గోడను నిర్మించాలని దశరథ చల్లా నర్సింహారెడ్డిని కోరారు. ఈ మేరకు స్పందించిన ఆయన పూర్తిగా తనవంతు సహకరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దాల బాలప్ప, సిద్దాల శ్రీశైలం, గజ్జెల రాంచందర్,



నర్సింహారెడ్డికి సమస్యలు వివరిస్తున్న స్థానికులు

బచ్చనమోని పద్మ నర్సింహ యాదవ్, కోదూరు సోమేశ్వర్, ఎరుకల వెంకటేశ్‌గౌడ్, భీమరాజు శంకర్, గంగమ్మరెడ్డి, అబ్బనగోని గోపి యాదవ్, బచ్చనమోని సైదులు, శివశంకర్‌లతో పాటు స్థానిక బస్తీవాసులు పాల్గొన్నారు.

అనంతరం చైర్మన్ జిల్లెలగూడ లక్ష్మీనర్సింహ స్వామి గుట్ట యాదవ బస్తీ మల్లన్న టెంపుల్ ప్రాంతాన్ని అదే విధంగా దాసరి నారాయణరావు కాలనీ జంగాల బస్తీని సందర్శించి స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.



## భక్తి శ్రద్దలతో శ్రీ జగ లింగేశ్వరునికి ప్రత్యేక పూజలు

**మెహిదీపట్నం, ఆగస్టు 24, ప్రభాతవార్త :** భోజగుట్ట శివనామ స్మరనతో మారుమ్రాగింది. హర హర మహాదేవ శంభో శంకర అంటూ భోజగుట్ట వాసులు శ్రీ జగ లింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం భోజగుట్ట లోని శ్రీ జగ లింగేశ్వర గౌరీ శంకర్ ఆలయంలో స్థానిక భక్తులు పంచామృతాలచే లింగేశ్వ రునికి అభిషేకం నిర్వహిచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గుడి మల్కాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ నాగం వేణు గౌడ్ ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనం తరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్ర మంలో ఆల య అధ్యక్షుడులు కట్టెల నర్సింహులు కమిటీ సభ్యులు ఎస్. శంకర్, ఈ. శంకర్, బొట్ట అంజయ్య, రాములు, కొండల్, దీపక్, భీమ్‌రావు, రాములు, బండ్ల హరికృష్ణ, మల్లేష్, నరసింహ, ఆనంద్, బసవ రాజ్, వెంకటి రమేష్, పులి కిట్టు, తేజ, మైపాల్ సాగర్, శేఖర్ సాగర్, క్రిష్ణ, భీమ్ రెడ్డి, మూర్తి, రాజేందర్, చిన్నబ సవరాజ్, దేవా, రవి, కుమ్మరాజుల వేణు, కైలాష్, వివేకానంద నగర్ బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఆంధ్రకేసరికి నివాళులర్పిస్తున్న కోదండరాం, రుద్రరాజు, దైవజ్ఞశర్మ, శ్రీరామ్, నరసింహారావు తదితర ప్రముఖులు

## ప్రకాశం జీవితం తరతరాలకు ఆదర్శం

**నాంపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త :** ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం నేటి రాబోయేతరాలకూ ఆదర్శమని గిడుగు రుద్రరాజు అన్నారు. ప్రకాశం పంతులు 154వ జయంతిని రవీంద్రభారతి కూడలిలోనున్న ఆయన విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. వారు నిష్కలంక నిజాయితీగల స్వాతంత్ర సమరయోధుడని రుద్రరాజు అన్నారు. ప్రకాశం సర్వత్రా ప్రజాసంక్షేమానికి తపనపడ్డారని, గ్రామస్వరాజ్యం కోసం సర్వశ్వాన్ని అర్పించారని నివాళులర్పించారు. ప్రకాశం అధ్యయన సంస్థ ప్రధాన కార్యదర్శి టంగుటూరి శ్రీరామ్ ప్రకాశం విగ్రహంచుట్టూ అపరిశుభ్రంగా ఉండడం చూసి స్వాతంత్ర్య సమరయోధులకిచ్చే గౌరవమిదేనా అంటూ ఆవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదం డరాం, నరసింహారావు, నిరంజన్‌సాయి, బసవరాజు, మురళి, శ్రీని వాస్, రంగనాథం, హనుమంతరావు, కొండారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఫణిభూషణ్ తదితరులు పాల్గొని ప్రకాశం పంతులుకు పుష్పాంజలితో ఘననివాళులర్పించారు.

## 80 ఏళ్ల చారిత్రాత్మక నాటకం 'ముందడుగు'

### నేడు రవీంద్రభారతిలో ప్రదర్శన

**రవీంద్రభారతి, ఆగస్టు 24, ప్రభాతవార్త :** తెలుగు రంగస్థలంమీద తొలి సామ్యవాద భావాలను వెదజల్లిన చారిత్రాత్మక నాటకం ముందడుగు అని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి. రమణాచారి అన్నారు. 1945లో తెనాలిలో వేలాదిమంది సమక్షంలో ఈ నాటకాన్ని ప్రదర్శించినట్లు చెప్పారు. ఆనాటి జమీందారీలు, భూస్వాముల దౌర్జన్యాలు, ఠానేదారుల ఆగడాలను ఎండగట్టిన ముందడుగు నాటకాన్ని బ్రిటిష్ ప్రభుత్వం 1946లో నిషేధించిందని తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలుగునాట సంచలనం సృష్టించిన ఈ నాటకాన్ని 40 ఏళ్ల తర్వాత 2022లో రత్నశేఖర్ దర్శకత్వంలో తిరిగి రంగస్థలం మీదకు తీసుకొచ్చిన ఘనత సమాహారా థియేటర్ గ్రూప్ సొంతమని ప్రశంసించారు. సోమవారం రాత్రి 6.30గంటల నుండి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో రసరంజని హైదరాబాద్ ఆధ్వర్యంలో వాసిరెడ్డి భాస్కరరావు, సుంకర సత్యనారాయణల రచన; రత్నశేఖర్ దర్శకత్వంలో రూపొంది లక్షలాది తెలుగు ప్రేక్షకుల వీరాభిమానాన్ని అందుకున్న 80ఏళ్లనాటి సంచలనాత్మక నాటకం ముందడుగు ప్రదర్శింపబడుతుందని రమణాచారి మీడియాకు వివరించారు.



జాబ్ మేళా నిర్వహిస్తున్న తులసి ముఖేష్ ముదిరాజ్

## మీర్‌పేట్‌లో జాబ్ మేళాకు విశేష స్పందన

**సరూర్‌నగర్, ఆగస్టు 24 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ కమలానెహ్రూనగర్ ముత్యాలమ్మ దేవాలయ గ్రౌండ్ ఆవరణలో ఆదివారం కార్పొరేషన్ సెక్టార్ 2 బిజెపి అధ్యక్షుడు తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు జాబ్ ప్లేస్‌మెంట్స్, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాహితీ సిస్టమ్స్ సహకారంతో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కింద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ చదివిన యువతీ యువకులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. అనంతరం తులసి ముఖేష్ మాట్లాడుతూ దశల వారీగా కార్పొరేషన్‌లోని అన్ని ప్రాంతాల్లో ఇలాంటి శిబిరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూల ప్రభాకర్, సిద్దాల శ్రీనివాస్, కసిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, గాజుల మధు, కొంద్రు గౌరీ శంకర్, జిల్లెల ప్రభాకర్‌రెడ్డి, జె.దామోదర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, తుమ్మల రమేష్, ముదిరాజ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



సురవరం సుధాకర్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న మీర్‌పేట్ మాజీ ప్రజాప్రతినిధులు

## సురవరం సుధాకర్‌రెడ్డి మృతి తీరని లోటు

**సరూర్‌నగర్, ఆగస్టు 24 ప్రభాతవార్త:** మాజీ ఎంపి, కమ్యూనిస్టు పార్టీ దిగ్గజ నేత సురవరం సుధాకర్‌రెడ్డి మృతి తీరని లోటని ఆయన గతంలో ప్రాతినిధ్యం వహించిన నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధి కిందకు వచ్చే మీర్‌పేట్‌కు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు అన్నారు. మాజీ సర్పంచ్ పల్లె పాండుగౌడ్, మాజీ కార్పొరేటర్ ఎద్ల మల్లేష్ ముదిరాజ్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ కుంచ నాగేందర్‌గౌడ్, సీనియర్ నాయకులు రామిడి బుచ్చిరెడ్డి, పెండ్యాల సత్యనారాయణ తదితరులు ఆదివారం ముగ్దూం భవన్‌కు వెళ్ళి సుధాకర్‌రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతికి నిజాయితీకి మారుపేరుగా నిలిచి మచ్చలేని స్వచ్ఛమైన నేత సురవరం సుధాకర్‌రెడ్డి అని కొనియాడారు.



విగ్రహాలను పంపిణీ చేస్తున్న డా. లక్కరాజు నిర్మల

## మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

**తార్నాక, ఆగస్టు 24 ప్రభాతవార్త :** అవా కేర్ ఫౌండేషన్ తార్నాక స్ట్రీట్ నెంబర్ వన్ లో పర్యావరణ పరిరక్షలో భాగంగా డాక్టర్ లక్కరాజు నిర్మల ఆధ్వర్యంలో ఆదివారం పలువురికి గణేష్ ప్రతిమలను అందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆవాకేర్ ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ లక్కరాజు నిర్మల నరసింహారావు, విద్య, రమ, లత, రమ్య తదిత రులు పాల్గొన్నారు.



ఆవిష్కరిస్తున్న జింబో, నిఖిలేశ్వర్ తదితరులు

## 'ఉరి కంబం నీడలో' పుస్తకావిష్కరణ

**సైఫాబాద్, ఆగస్టు 24 ప్రభాతవార్త:** కె.రాజన్న రచించిన 'ఉరి కంబం నీడలో' ఒక బహుజనుడి ఆత్మకథ అనే పుస్తకాన్ని ఆదివారం సాయంత్రం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ప్రముఖ రచయిత, విశ్రాంత జడ్జి డా.మంగారి రాజేంద్ర 'జింబో' ఆవిష్కరించారు. ఈ పుస్తకావిష్కణ సభకు ప్రముఖ విప్లవ కవి నిఖిలేశ్వర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జింబో మాట్లాడుతూ తన కథను రాజన్న ఒక బహుజనుడి కథ మార్చి ఉరి కంబం నీడలో పుస్తకం తీసుకురావడం గొప్ప విశేషమన్నారు. ఇలాంటి పుస్తకాలు రావాడం అరుదని, ఇంకా ఇలాంటి పుస్తకాలు రావాలని, ముఖ్యంగా ఈ పుస్తకాన్ని ఆంగ్ల భాషలోకి తీసుకు రావాలని ఆయన రాజన్నకు సూచించారు. రాజన్నపై కోర్టు తప్పుదు తీర్పు ఇచ్చిందని, దీంతో ఆయన చేయని నేరానికి శిక్ష అనుభవించారని విచారం వ్యక్తం చేశారు. నిఖిలేశ్వర్ మాట్లాడుతూ రాజన్న తన బాధలన్ని ఒక పుస్తకంగా తీసుకురావడం ఎంతో గొప్ప విశేషమన్నారు. ఈ పుస్తకావిష్కరణ సభలో ప్రముఖ పాత్రికేయులు డా.కె.శ్రీనివాస్, ఎన్.వేణుగోపాల్, కవి ఏనుగు నరసింహారెడ్డి, డా.అహిల్య మిశ్రా, యాటకర్ల మల్లేష్, ఎన్.ఆర్.స్వామి, కాంతం ప్రేమ్‌లాల్, శ్రీకృష్ణ, రచయిత కె.రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను అడ్డుకోకపోతే మాలలకు భవిష్యత్తు లేదు

**సైఫాబాద్, ఆగస్టు 24 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు చేసి చేపట్టిన ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణతో మాలల భవిష్యత్తు దెబ్బతిందని, దీన్ని మాలలు అడ్డుకోకపోతే మాల జాతికి సామాజిక బానిసత్వం తప్పదని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డా.వి.ఎల్.రాజు హెచ్చరించారు. ఆదివారం నాడిక్కడ జరిగిన వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. మనువాద దోపిడీ కులాల మాఫియా రాజ్యంపై తిరుగుబాటు చేయకపోతే కోల్పోయిన ఉమ్మడి ఎస్సీ రిజర్వేషన్ హక్కులను సాధించుకోలేమన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి, కలెక్టర్లకు వినతిపత్రాలను అందజేయాలని ఆయన కోరారు. ఈ ఆందోళన కార్యక్రమంను నవంబరు నెలాఖరువరకు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాల మహానాడు జాతీయ కార్యదర్శి సంకు శ్రీనివాసులు, రాష్ట్ర అధ్యక్షుడు జె.ఎన్.రావు, నాయకులు రాయప్ప, దేవేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ సుదర్శన్‌రెడ్డిపై ఆరోపణలు నిరాధారం

**సైఫాబాద్, ఆగస్టు 24 ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు మాజీ న్యాయమూరి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై కక్షపూరితంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఆరోపణలు చేశారని, ఆయన ఆరోపణలన్ని పచ్చి అబద్ధమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ చెప్పారు. దేశ హోం శాఖ మంత్రిగా ఉన్న అమిత్‌షా లేనివి ఉన్నట్లుగా సృష్టించి, ప్రజలను తప్పుదారి పట్టించడం ఆయన స్థాయికి తగదన్నారు. ఇప్పటి వరకు దేశంలో ఏ హోం శాఖ మంత్రి ఇలాంటి నీచస్థాయికి దిగజారలేదని, సుదర్శన్‌రెడ్డిపై నిందారోపణలు చేసిన అమిత్‌షాను వెంటనే అరెస్టు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి నక్సలిజానికి మద్దతు ఇచ్చారని చెప్పడం అమిత్‌షా అవగాహన లోపం, బుద్ధిమాన్యానికి నిదర్శనమన్నారు. సుదర్శన్‌రెడ్డి పదవిలో ఉన్నప్పుడు సల్వాజుడుంపై ఇచ్చిన తీర్పును ఆ సందర్భంగా ఈ సమయంలో చెప్పడం అమిత్ షా నీచ సంస్కృతి బహిర్గతమయ్యిందన్నారు. సల్వాజుడుం సందర్భంగా మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్న ఆనాటి ప్రభుత్వం పోలీస్ వ్యవహరిస్తున్న్న తీరుపై సుదర్శన్‌రెడ్డి మానవత్వానికి ప్రాముఖ్యతను ఇస్తూ ఇచ్చిన తీర్పు దేశంలోని మానవ విలువలకు ఆయన ఇచ్చినటువంటి విలువలను అర్థం చేసుకోకుండా, తీర్పు మూలంగా ఇప్పటికి నక్సలిజం కొనసాగుతున్నదని చెప్పడం ఆయన మానసిక స్థితికి అద్దం పడుతుందన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తమ అభ్యర్థికి తిరుగులేదని గ్రహించిన అమిత్‌షా ప్రభుత్వానికి, ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డిని ప్రకటించడంతో కేంద్ర ప్రభుత్వానికి గొంతులో వెలక్కాయి పడినట్లయిందన్నారు. రాజకీయాలకు అతీతంగా మానవత్వం కలిగిన పార్లమెంట్ సభ్యులు సుదర్శన్‌రెడ్డిని గెలిపించి తప్పుడు ప్రచారం చేస్తున్న అమిత్‌షాకు బుద్ధి చెప్పాలని వి.ఎస్.బోస్ పిలుపునిచ్చారు.

## ఉచితంగా లక్ష మట్టి విగ్రహాలను పంపిణీకి ఏర్పాట్లు

**హైదరాబాద్ ఆగస్టు 24 ప్రభాతవార్త:** పర్యావరణ హితమైన ఎకో వినాయక ప్రతిమల పంపిణీకి హెచ్ఎండీఏ సన్నద్ధమైంది. జల వనరుల సంరక్షణ, కాలుష్య నియంత్రణ లక్ష్యంగా 2017 సంవత్సరం నుంచి ఈ కార్యక్రమాన్ని చేపడుతూ ఉచితంగా అందిస్తోంది. సుమారు లక్ష మట్టి విగ్రహాలను ఈ నెల 24 నుంచి 26 వరకు పంపిణీ చేయనున్నట్లు హెచ్ఎండీఏ వెల్లడించింది. పంపిణీ కేంద్రాలు వివరాలు ఈ విధంగా ఉన్నాయి.



శిల్పారామం (హైటెక్ సిటీ), మెట్రో క్యాష్ అండ్ క్యారీ (కూకట్‌పల్లి), శిల్పారామం (ఉప్పల్), ఆరోగ్యశ్రీ కార్యాలయం, సైలెంట్ వ్యాలీ హిల్స్ (జూబ్లీహిల్స్), ఐఏఎస్ క్వార్టర్స్, రోడ్డు నంబరు 10 (బంజారాహిల్స్), కేబీఆర్ పార్కు ప్రవేశ ద్వారం, హిందూ పత్రిక కార్యాలయం, ట్యాంక్, సచివాలయం, ఎన్టీఆర్ గార్డెన్, ప్రియదర్శిని పార్కు (సరూర్‌నగర్), రాజీవ్‌గాంధీ పార్కు (వనస్థలిపురం), కుందన్‌బాగ్, ఐఏఎస్ కాలనీ (బేగంపేట), దుర్గంచెరువు పార్కు ప్రవేశద్వారం, వేదిక్‌ధర్మ ప్రకాశ్ స్కూల్ (పాతబస్తీ), గ్రీన్‌ల్యాండ్స్ (బేగంపేట), ప్రెస్‌క్లబ్ (సోమాజిగూడ), ఎల్లమ్మ దేవాలయం (బల్కంపేట), టూప్స్ రెస్టారెంట్ (జూబ్లీహిల్స్), పెద్దమ్మ టెంపుల్(జూబ్లీహిల్స్), రైతు బజార్ (మెహిదీపట్నం), గణేశ్ టెంపుల్ (సికింద్రాబాద్), హెచ్ఎండీఏ కార్యాలయం (అమీర్‌పేట), భారతీయ విద్యాభవన్ (సైనిక్‌పురి), వాయుపురి రిక్రేషన్ సెంటర్, సఫిల్‌గూడ పార్కు, మైండ్ స్పేస్ (మాదాపూర్), మైహోం నవదీప (మాదాపూర్), తార్నాక కమర్షియల్ కాంప్లెక్స్, ఇందూ అరణ్య (బండ్లగూడ). అదే విధంగా మొబైల్ వ్యాను ద్వారా రాంకీ టవర్స్ (మాదాపూర్), మలేషియా టౌన్‌షిప్ (కేపీహెచ్‌బీ), ఎస్ఎంఆర్ వినయ్ (మియాపూర్), మైహోం జ్యువెల్ ఫైవ్‌లైన్ రోడ్డు (మియాపూర్), ఇందూ పార్చ్యూన్ (కూకట్‌పల్లి), పలు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు, హెచ్‌జీసీఎల్ కార్యాలయం (నానక్‌రాంగూడ) పూర్తి వివరాల కోసం కె.శంకర్ (ఈఈ) 9849909845, జె.గణేష్ (డిప్యూటీ ఈఈ)7989371104 నంబర్లను సంప్రదించాలని హెచ్ఎండీఏ సూచించింది. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ సహకారంతో : హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) ఏటా లక్ష వినాయక మట్టి విగ్రహాలు, గ్రేటర్ హైదరాబాద్ నగరపాలక సంస్థ (జీహెచ్ఎంసీ) రెండు లక్షల మట్టి ప్రతిమలను నగరంలోని రీజనల్ సర్కిళ్లలోని వార్డు కార్యాలయాల్లో పంపిణీ కార్యక్రమం చేస్తున్నారు.

# మాగంటి గోపినాథ్ సేవలు మరువలేనివి

**యూసుఫ్‌గూడ, ఆగస్టు 24, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ నియోజక వర్గానికి మాగంటి గోపీనాథ్ చేసిన సేవలను ప్రజలు ఎన్నటికీ మరువలేరని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ నియోజక వర్గం పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్ మెజెస్టిక్ మాగంటి గోపీనాథ్ సంతాప సభ నిర్వహించారు. ఈ సభలో మాజీ మంత్రులు మహ్మూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రులు మహ్మూద్ అలీ తలసాని శ్రీనివాస్ యాదవ్‌లు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజక వర్గాన్ని అన్నివిధాల ఆదర్శవంతంగా తీర్చిదిద్దారని అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ అహర్నిశలు సమస్యల కోసం పోరాడేవారని గుర్తు చేశారు. నియోజక వర్గం ప్రజలకు తాగు నీటి సమస్యను పరిష్కరించేందుకు రిజర్వాయర్ నిర్మించారని, రోడ్లు, డ్రైనేజీ, డబల్ బెడ్రూమ్ ఇళ్లు నిర్మించారని తెలిపారు. మాగంటి రుణం తీర్చుకునే రోజు వచ్చిందని ఉప ఎన్నికల్లో ప్రతి ఒక్కరు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని గుర్తు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ శాసన సభ్యుడిగా మాగంటి గోపినాథ్ ప్రజా ఆదరణ పొందిన నాయకుడిగా పేరు తెచ్చుకున్నారని ఆయన పార్టీ కార్యక్రమాలతో పాటు తన సొంతంగా అనేక సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు.



దివంగత ఎమ్మెల్యే మాగంటికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు తదితరులు

ఎర్రగడ్డ ఇన్‌చార్జ్‌గా తనకు పార్టీ అధిష్టానం అప్పజెప్పిందని ప్రతి కార్యకర్తకు తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఉప ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో మంత్రులు, కార్పోరేషన్ చైర్మన్‌లు ఓట్ల కోసం వస్తున్నారని వారు ఇచ్చిన వాగ్దానాలను ఏమాత్రం నేరవేర్చారని ప్రజలు ప్రశ్నించాలని అన్నారు. రాబోయే ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపుకు కృషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో కార్పోరేటర్‌లు సబీహాగౌసుద్దీన్, శ్రీహరి బాబురావు, ముద్దం నర్సింహ యాదవ్, మందారి శ్రీనువాస్, దేదిప్యవిజయ్‌కుమార్, రాజ్‌కుమార్ పటేల్, రవిందర్‌రెడ్డి, మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి, సోహేల్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు డి.సంజీవ, మోసిన్‌ఖురేషి, రహీమ్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎంపి ఈటల పరామర్శ

**రామంతాపూర్, ఆగస్టు 24 ప్రభాతవార్త :** రామంతపూర్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా జరిగిన ఊరేగింపులో విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆదివారం మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ పరామర్శించారు. ఇటీవల శ్రీకృష్ణ జన్మాష్టమి ఊరేగింపు వేడుకలలో విద్యుత్ షాక్‌కు ఐదుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఆదివారం బాధిత కుటుంబాలను మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్‌తోపాటు రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు తదితరులు మృతులు శ్రీకాంత్ రెడ్డి, సురేష్ యాదవ్, రుద్ర వికాస్, రాజేందర్ రెడ్డి, కృష్ణ యాదవ్ కుటుంబ సభ్యులను కలిసి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి తగు చేయూత అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం దీనిపై స్పందించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బండారు వెంకటరావు, రేవు నరసింహ కురుమ, కాపర్తి మోహన్ కృష్ణ, గడ్డం సాయికిరణ్, సర్వ సత్తయ్య యాదవ్, బోసాని పవన్, బాబు యాదవ్, వేముల వెంకటరెడ్డి, పడిగం నాగేష్, ఎల్లాచారి, చింత కింది ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో ర్యాలీ

**రామంతాపూర్, ఆగస్టు 24 ప్రభాతవార్త :** రామంతపూర్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా విద్యుత్ షాక్‌కు గురై అయిదుగురు యువకులు మరణించడం బాధాకరమని, వారి కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం రాత్రి రామంతాపూర్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, బేతి సుభాష్‌రెడ్డి, బిఆర్ఎస్ మల్కాజిగిరి ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి పలువురు పార్టీ నేతలతో కలిసి మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు పార్టీ నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదంలో ఐదురుగు మృత్యువాత పడడం బాధాకరమన్నారు. ప్రభుత్వం నుంచి వారికి తగు చేయూత అందించాలని కోరారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన వారికి ప్రభుత్వం చేయూత అందించాలని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రామంతాపూర్ ప్రధాన రహదారిలో భారీ ఎత్తున కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బండారు శ్రీవాణి, చేతన పలువురు మాజీ కార్పొరేటర్లు, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌పై జూ. ఎన్టీఆర్ అభిమానుల ఫిర్యాదు

**సికింద్రాబాద్, ఆగస్టు 23 ప్రభాతవార్త :** జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో తమ అభిమాన నటుడు మీద అనుచిత వాక్యాలు చేసిన అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మీద చర్యలు తీసుకోవాలని కోరుతూ గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌లో. ఈ ఘటన పై గాంధీనగర్ పోలీస్ సిబ్బంది ఎస్.ఐ హరీశ్‌కి కంప్లైంట్ పత్రాన్ని అందజేసి వెంటనే స్పందించి కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ సభ్యులు మాట్లాడుతూ తమ అభిమాన హీరో జూనియర్ ఎన్టీఆర్‌పై చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని అలాగే ఫ్యాన్స్ ముందు బహిరంగంగా తమ అభిమాన హీరోకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక ఎమ్మెల్యే హోదాలో ఉండి ఇలా మాట్లాడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు చందు యాదవ్, కే.విజయ్, టీంకు, రాము, కమల్, మారుతి, సాయి, కృష్ణ, అరవింద్, హర్ష, నాగరాజు పాల్గొన్నారు.

## అధునిక హంగులతో ముదిరాజ్ భవనం : ఎం.రజితరెడ్డి

**ఉప్పల్, ఆగస్టు 24 ప్రభాతవార్త :** ఉప్పల్‌లో అధునాతన హంగులతో నిర్మిస్తున్న ముదిరాజ్ భవన్ త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి రానుందని స్థానిక కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఉప్పల్‌లో ముదిరాజ్ భవన్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో కార్పొరేటర్ నిధులతో పనులు చేపట్టామని, ఇంకా కొన్ని పనులు పెండింగ్ లోనే ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధుల ఆహ్వానం మేరకు ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్ రెడ్డి ముదిరాజ్ భవనాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. ముదిరాజ్ భవన్ పూర్తి స్థాయిలో నిర్మాణానికి, ఇతర సౌకర్యాలను కూడా కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్, ఏఈ రాజ్ కుమార్, ముదిరాజ్ సంఘం నేతలు మహంకాళి కృష్ణ,మామిళ్ళ బాలరాజు,ఈగ బాలయ్య,ఈగ లక్ష్మణ్,రాపాక వెంకటేష్, ఈగ అంజయ్య, ఈగ శ్రీనివాస్, మహంకాళి రాజు,సల్లా ప్రభాకర్ రెడ్డి, తలారి జహంగీర్, కావలి రాము తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డికి పితృవియోగం

**ఉప్పల్, ఆగస్టు 24 ప్రభాతవార్త :** ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డికి పితృ వియోగం కలిగింది. సుభాష్‌రెడ్డి తండ్రి బేతి చంద్రారెడ్డి (90) ఆదివారం మృతి చెందారు. దీంతో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు బేతి చంద్రారెడ్డి పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. బేతి చంద్రారెడ్డికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. మల్లాపూర్‌లోని శ్మశానవాటిలో అంత్యక్రియలు నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ పలువురు పార్టీల నేతలు ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని పరామర్శించారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

**ఉప్పల్, ఆగస్టు 24 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని ఓం శాంతి ఓం సంస్థ ఆధ్వర్యంలో అధికారం ఉప్పల్ అపురూప హైట్స్‌లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిబిరాన్ని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బన్నాల గీత మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్త దానంతో ఒక వ్యక్తి జీవితాన్ని కాపాడవచ్చని తెలిపారు. రక్తదాన కార్యక్రమానికి విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అపురూప హైట్స్ అధ్యక్షులు రామ్ రెడ్డి, పలువురు ఓం శాంతి ఓం టీం సభ్యులు పాల్గొన్నారు.

## గణనాధుని ఆగమన వేళ.. ట్రాఫికర్

(మొదటి పేజీ తరువాయి)

వర్షాలను దృష్టిలో పెట్టుకొని మండపాలు, ఇతర ఏర్పాట్లు చేయాలి. భక్తుల తాకిడికి తగినట్లుగా మండపాల వద్ద ఏర్పాట్లు తప్పనిసరి.

•వాహనాలు పార్క్ చేసుకొనేందుకు ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్కు ఆటంకం కలిగించొద్దు. భక్తులను గైడ్ చేసేలా వాలంటీర్లను నియమించండి. ముఖ్యంగా ట్రాఫిక్, క్యూలైన్లను నియంత్రించేందుకు. మండపాల వద్ద తగిన శుభ్రత పాటించాలి.

•పాయింట్ బుక్ ఏర్పాటు చేయాలి. మండప నిర్వాహకుల కమిటీ సభ్యుల పూర్తి వివరాలు (పేరు, తండ్రిపేరు, ఫోన్ నంబర్, చిరునామా), కమిటీ ప్రెసిడెంట్,కన్వీనర్, సెక్రటరీ ఎవరో స్పష్టంగా నమోదు చేయాలి.

•అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.విగ్రహం నిమజ్జనం కోసం ప్రభుత్వం,జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖ సూచించిన అధికారిక నిమజ్జన స్థలాలు మాత్రమే వినియోగించాలి. పోలీస్ ఇచ్చిన అనుమతి కాపీని మండపంలో కనబడేలా ప్రదర్శించాలి.

నవరాత్రి మండపాల్లో తీసుకోవాల్సి న జాగ్రత్తలు..

•అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించండి.-విద్యుత్ కనెక్షన్ల విషయంలో జాగ్రత్త. చిన్నారులకు అందేలా వైర్లను ఏర్పాటు చేయొద్దు. స్థానికులు, సత్ప్రవర్తన కలిగిన వారినే వాలంటీర్లుగా నియమించుకోవాలి.-వాలంటీర్లకు ఐడీ కార్డులు ఉండేలా చూసుకోవాలి. రాత్రిపూట కూడా వాలంటీర్లను మండపం వద్దే ఉండేలా చూసుకోవాలి.-తనిఖీ చేసిన తర్వాతే భక్తుల్ని మండపంలోకి అనుమతించాలి.

•విద్యుత్ కనెక్షన్ల విషయంలో జాగ్రత్తలు పాటించండి. మండపాల వద్ద టపాకాయలు, మందుగుండు సామగ్రి ఉంచొద్దు.-మండపంలో ఎమర్జెన్సీ లైట్ అందుబాటులో ఉంచండి. జనరేటర్ వాడితే ఇంధనాన్ని మండపం సమీపంలో నిల్వ చేయొద్దు.

•సాంస్కృతిక కార్యక్రమాల సమయంలో భక్తులకు తగిన ఏర్పాట్లు చేయాలి. అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే వస్తువులను మండపం సమీపంలో పెట్టొద్దు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్పీకర్లను నిర్ణీత డెసిబెల్స్ వరకే వాడాలి. ఆస్పత్రులు, విద్యాలయాలకు సమీపంలోని మండపాలు సౌండ్ సిస్టమ్ విషయంలో నిబంధనలు పాటించాలి. నిమజ్జనం కోసం కేటాయించిన రూట్లోనే వెళ్లాలి.

## బహదూర్‌పురలో విద్యుత్ అధికారుల స్పెషల్ డ్రైవ్

**యాకుత్‌పుర, ఆగస్టు 24, ప్రభాతవార్త :** గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా టిజిఎస్‌పిడిసిఎల్ ఫలక్‌నుమా ఏడిఈ రాజుతో పాటు ఫలక్‌నుమా, హుస్సేనీఆలం విద్యుత్ అధికారులు, లైన్‌మెన్లు కలిసి పాతబస్తీలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. బహదూర్‌పుర నియోజకవర్గం పరిధిలోని అలియాబాద్, ఫూల్‌బాగ్ చమన్, లాల్‌దర్వాజ,గొల్లకిడికి, మురళీనగర్, దేవిబాగ్, మహరాజ్‌గంజ్, దూద్‌బౌలి తదితర ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. అసౌకర్యంగా ఉన్న విద్యుత్ వైర్లు అదేవిధంగా క్రాస్ వైర్లు, కేబుల్ వైర్లను తొలగించారు. గణేష్ విగ్రహాలు వెళ్లె మార్గంలో ఇబ్బందులు కలగకుండ ముందు జాగ్రత్తగా అన్ని చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యదర్శి కౌడి మహేందర్,బహదూర్‌పుర నియోజకవర్గం గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ ఉదయ్ కిరణ్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బహదూర్‌పుర నియోజకవర్గం గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ ఉదయ్ కిరణ్ రెడ్డి మాట్లాడుతూ పాతబస్తీలో గణేష్ నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయని తెలిపారు.

## అమ్మ వారి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలి

### కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**అడ్డగుట్ట ఆగస్టు 24, ప్రభాతవార్త :** అమ్మ వారి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని,ఆమె అనుగ్రహంతో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు.ఆదివారం సికింద్రాబాద్ మారేడుపల్లిలోని న్యూక్లబ్ ఆవరణలో ఉన్న నాగదేవత ఆలయంలో న్యూక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకలలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను క్లబ్ సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మ ఆశీర్వాదం ఉంటే ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మాజీ మార్కెట్ చైర్మన్ ముప్పిడి గోపాల్, క్లబ్ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రశాంత్, కోశాధికారి తరుణ్, కమిటీ సభ్యులు రాజశేఖర్, ప్రియాంక, విజయ్‌మోహన్, సాయికిరణ్, నాయకులు రమేష్ సంతోష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలతో కాంగ్రెస్‌కు విశేష ఆకర్షణ

### కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్ ఆగస్టు 24, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను చూసి ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు.ఆదివారం రసూల్‌పురా వార్డు 2లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారిని పార్టీలోకి ఆహ్వానిస్తూ ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ కండువాలను కప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రాధాన్యతా క్రమంలో అమలు చేస్తుందన్నారు.రాహుల్ గాంధీని ప్రధానిని చేయడానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలన్నారు.పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు 2 కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయక మండపానికి ప్రారంభోత్సవం

**బోడుప్పల్ ఆగస్టు 24 ప్రభాతవార్త;** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బొమ్మక్ శ్రీనివాస్ కుమారుడు కీ.శే బొమ్మక్ సందేశ్ జ్ఞాపకార్థంగా వినాయకుడి మండపాన్ని నిర్మించారు. ఆదివారం వినాయకుడి మండప ప్రారంభోత్సవంలో మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్‌తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు రాసాల వెంకటేష్ యాదవ్, బొమ్మక్ కళ్యాణ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఫకీర్ హరినాద్ రెడ్డి, పులకండ్ల జంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విజేతలకు బహుమతుల ప్రదానం

చిక్కడపల్లి ఆగస్టు 24 ప్రభాతవార్త: నవ్యనాటకసమితితి ఆధ్వర్యంలో 26వ ఎవి సావిత్రి లలిత సంగీతపోటీలలో విజేతలుగా నిలిచినవారికి బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత వేమరాజు విజయకుమార్, చైర్‌పర్సన్ యువిఎల్.ఆనంద, కోఆర్డినేటర్ ఎన్.సుధామాల వివరించారు.

## వైకుంఠధామం అభివృద్ధికి సహకరిస్తా: టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 24 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివార్లలోని మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ చల్లా లింగారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనుక ఉన్న వైకుంఠ ధామం అభివృద్ధికి సహకరిస్తామని తెలంగాణ పట్టణ ఆర్థిక మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టియుఎఫ్ఐడిసి) ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డి హామీనిచ్చారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు, జిల్లెలగూడ గ్రామ మాజీ ఎంపిటిసి సిద్దాల దశరథ వినతి మేరకు పర్యటించిన ఆయన స్మశానవాటికను పరిశీలించారు. ఈ సందర్భంగా సిద్దాల దశరథతో పాటు ఆయన సోదరులు సిద్దాల బాబయ్య, సిద్దాల కొమురయ్య, స్వర్గీయ సిద్దాల యాదయ్య, స్వర్గీయ సిద్దాల పాండులు తమ తల్లిదండ్రులు సిద్దాల కమలమ్మ, జంగయ్యల స్మారకార్థం తమ స్వంత డబ్బులతో నిర్మించిన దహనవాటికను అదే విధంగా అంత్యక్రిలయ కోసం వచ్చే వారు కూర్చోడానికి వీలుగా ఏర్పాటు చేసిన 20 సిమెంట్ బెంచీలను ఆయన పరిశీలించారు. అయితే స్మశానవాటికలో ఆదనంగా మరో దహనవాటికను నిర్మించాలనీ అంత్యక్రియల కోసం వచ్చే వారి కోసం స్నానాల గదులను నిర్మించాలనీ, నీటి సరఫరా చేయించాలనీ, స్మశానవాటిక స్థలం చుట్టూ ప్రహరీ గోడను నిర్మించాలని దశరథ చల్లా నర్సింహారెడ్డిని కోరారు. ఈ మేరకు స్పందించిన ఆయన స్మశానవాటికలో సమస్యలు పరిష్కరించిన అభివృద్ధి పనులు చేయడానికి సహకరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దాల బాలప్ప, సిద్దాల శ్రీశైలం, గజ్జెల రాంచందర్, బచ్చనమోని పద్మ నర్సింహ యాదవ్, కోడూరు సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని పాఠ్యాంశాలలో చేర్చాలి

(మొదటి పేజీ తరువాయి)

జయరాజ్, హైకోర్టు న్యాయవాది, వి.సి.కే.పార్టీ తెలంగాణ అధ్యక్షులు జిలకర్ర శ్రీనివాస్, విశ్వజన కళా మండలి వ్యవస్థాపకులు మాస్టర్‌జీ, కేవీపీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్, ఎం.ఎస్.ఎస్.జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బైరి నరేష్, బీసీ హిదూ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్, జైభీం మహాసేన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు రాజ్యాంగం అంజన్న, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గట్టు అశోక్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మాముదూరి మహంకాళి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించుకోవల్సి న బాధ్యత మనందరిపైనా ఉందని, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే ప్రతి వ్యక్తికి రాజ్యాంగంపై అవగాహన ఉండాలని అన్నారు. రాజ్యాంగం పై విద్యార్ధి దశనుంచే అవగాహన కల్పించాలని, అందుకే రాజ్యాంగాన్ని పాఠ్యాంశాలలో ఒక సబ్జెక్టుగా చేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మనువాదనాన్ని పాఠ్యాంశాలలో చేరుస్తూ, రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ప్రతి మనిషికి సమాజంలో సమాన హక్కులు కల్పించేందుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవటం అంటే మన హక్కులను మనం కాపాడుకోవటమేనని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ రాజ్యాంగ దీక్షలో జైభీం మహాసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు అక్కిదాసరి రవీందర్బఆబు, నందూరి యాదన్న, దుద్దు చందు, ఆవుల ఏస్నేరు రాణి, కే.ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నకు ఘనంగా బోనాలు

(మొదటి పేజీ తరువాయి)

పాపయ్య యాదవ్ తదితరులు పాల్గొని మల్లన్నకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ మహిమాన్విత మల్లన్న స్వామి కొలిచిన భక్తులకు కొంగు బంగారంగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రతీ ఏటా మల్లన్న వేడుకలలో భక్తుల సంఖ్య భారీగా పెరుగుతుండడం మల్లన్న స్వామి మహిమలకు నిదర్శనమన్నారు.


IN THE COURT OF THE HON'BLE PRINCIPAL. JUNIOR CIVIL JUDGE, RANGAREDDY DIST, AT: HAYATHNAGAR.
O.S. No. 621 OF 2025

Betwee:

1. V. Laxmamma W/o.Vaddepalli Yadi Reddy Late Occ: Housewife, Age 59years, R/o.H.No; 4-101/20, Pedda Amberpet (V), Abdullapurmet( M), Ranga Reddy Disrtict.
2. Jonnada suma W/o Jonnada Sainath Reddy, D/o. Vaddeypalli Yadi Reddy late, Occ : House wife, Age : 45 years, R/o.H.N :4-101/20, Surya Sai Nagar, Thurkaymajal, Abdullapurmet (M), Ranga Reddy Disrict.
3. V. Sudhakar Reddy S/o Vaddepalli Yadi Reddy Late Occ: Housewife, Age : 59years, R/o. H.No; 4-101/20, Pedda Amberpet (V), Abdullapurmet( M), Ranga Reddy Disrtict.

..Plaintiffs

AND

1. Tha Tahsildar Mandal Revenue Officer Abdullapur Met Mandal, Ranga Reddy District

...Defendants

To,
All Concerned

That the Plaintiffs filed the above suit seeking for the relief of declaration to declare themselves as the owners and legal heirs of Late. Sri. Vaddepalli Yadi Reddy, pertaining to the following schedule property and as such if any other person(s) had any right or interest or title to the schedule property he/they can come and attend either in person or though their Advocate duly instructed by them on 29.08.2025 before the above said Hon'ble Court without fail. If he/they do(es) not attend the above said Hon'ble Court on that date, the said Suit will be decided in their absence. Hence this Notice.

# By order of the Court #
T.EESHWAR GOUD
GANDI BHARGAVI
ADVOCATES
# Flot No. 278, Shanthinagar, Hayathnagar, R.R.District, Telangana. Ph: 8297197166



IN THE COURT OF HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJ-GIRI DISTRICT AT:: MEDCHAL
O.S.No. 261 OF 2025

BETWEEN:
Smt. Gnani Reddy Swathi& 2 Others

... PLAINTIFFS

AND

1) The Tahsildar, Quthbullapur Mandal, Medchal - Malkajgiri District.
2) All Concerned

...DEFENDANTS

To,
All Concerned

NOTICE

Please take notice that the Plaintiffs have filed the above suit for Declaration to declare the Plaintiff's as legal heirs of Late Gnani Reddy Krupakar Reddyconsequently declare the plaintiffs as owners of the Suit Schedule Property against you and others. You are hereby summoned to appear before the above court on 08-09-2025 at 10.30 A.M. either in person or through an advocate failing which you will be set-exparte and the case will be determined in your absence in favour of the plaintiffs. Hence take notice.

// BY ORDER OF THE COURT //
M/S C.RAVINDRANATH REDDY
ADVOCATES
H.No.1-5-471, Ayyappa Nagar, Old Alwal, Secunderabad - 500 010
Contact: 8008004027



IN THE COURT OF THE HON'BLE II SENIOR CIVIL JUDGE: MEDCHAL MALKAJ-GIRI DIST. AT: KUSHAIGUDA
I.A.NO.329 OF 2024
IN
O.S NO 846 OF 2022

Between :
Metta Rajkumar

.... Petitioner/ Plaintiff

AND

A.Hemachander rao

... Respondent/Defendant

To.
1). A.Hemachander rao, s.o Srinivas rao, Aged about 46 years, occ; Business, R/o H.NO. 2-4-907/407, Rinda Residency, New Nagole, Hyderabad (Defendant)

NOTICE

Take notice that the above petitioner/ Plaintiff has filed the above interim application to condone the delay caused in filing of restoration petition in the main suit for it's original stage against you. After filing of the above application, the petitioner/ plaintiff several times deposited process before the Hon'ble 2nd sr. civil judge court Medchal malkajgiri , and the notices were issued by the Hon'ble court against you but you deliberately avoided to receive the notices issued by the Hon'ble court, seeing your indifferent attitude, finally the petitioner/ plaintiff brought to the notice of the Hon'ble court, then the Hon;ble court after verification of Record, was pleased to passed orders for substitute of service by way of Paper publication intimating and informing the same and the above case was posted on 12-09 -2025, for your appearance, make it convenience on the said date either in person or through an advocate at about 10:30 A.m, before the said Hon'ble court, along with your counter or objections if any to defend the same, failing which the matter will be decided in your absence as exparte.

"By order of court"
M/s.BOMMAW RAZAIIAH
M.A;LL.M
ADVOCATES
# Plot No 57, II Floor, Kothapet, Hyderabad
mobile no : 9949142423



IN THE COURT OF THE HON'BLE II SENIOR CIVIL JUDGE: MEDCHAL MALKAJ-GIRI DIST. AT: KUSHAIGUDA
I.A.NO.328 OF 2024
IN
O.S NO 846 OF 2022

Between :
Metta Rajkumar

.... Petitioner/ Plaintiff

AND

A.Hemachander rao

... Respondent/Defendant

To.
1). A.Hemachander rao, s.o Srinivas rao, Aged about 46 years, occ: Business, R/o H.NO. 2-4-907/407, Rinda Residency, New Nagole , Hyderabad (Defendant)

NOTICE

Take notice that the above petitioner/Plaintiff has filed the above interim application to condone the delay caused in filing of restoration petition in the main suit for it's original stage against you . After filing of the above application, the petitioner/plaintiff several times deposited process before the Hon'ble 2nd sr. civil judge court Medchal malkajgiri , and the notices were issued by the Hon'ble court against you but you deliberately avoided to receive the notices issued by the Hon'ble court, seeing your indifferent attitude, finally the petitioner/plaintiff brought to the notice of the Hon'ble court, then the Hon;ble court after verification of Record, was pleased to passed orders for substitute of service by way of Paper publication intimating and informing the same and the above case was posted on 12-09 -2025, for your appearance, make it convenience on the said date either in person or through an advocate at about 10:30 A.m, before the said Hon'ble court, along with your counter or objections if any to defend the same. failing which the matter will be decided in your absence as exparte.

"By order of court"
M/s.BOMMAW RAZAIIAH
M.A;LL.M
ADVOCATES
# Plot No 57, II Floor, Kothapet, Hyderabad
mobile no : 9949142423

